ప్రజాశక్తి

బుధవారం 5 ఫిబ్రవరి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



అభివాదం చేస్తున్న ప్రజా సంఘాల నేతలు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు తదితరులు

ప్రజల గొంతుక పిడిఎఫ్

- ప్రజా సంఘాల నాయకులు
- లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : శాసన మండలిలో ప్రజా సమస్యలపై గొంతు విప్పేది పిడిఎఫ్ అభ్యర్థులేనని పలువురు ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. కృష్ణా- గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీచేస్తున్న కె.ఎస్.లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మచిలీపట్నంలని యుటిఎఫ్ హాలులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు అంగన్వాడీలు, సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలు శాసన మండలిలో తీసుకువెళ్లటమే కాక, వాటి పరిష్కారానికి కషి చేసిన ఘనత పిడిఎఫ్ అభ్యర్థులకే దక్కుతుందన్నారు. అలాగే వారు చేసే ఉద్యమాలకు మద్దతు ఇవ్వడంతోపాటు (మిగతా 2లో)

పౌల్ట్రీకి 'కొక్కిరి' దెబ్బ

- అప్రమత్తమైన యంత్రాంగం
- వ్యాధి నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి



బలవ్మైన వేరియంట్‌గా రూపాంతరం చెందిన కొక్కిరి తెగులు (విఆర్‌డి)తో ఫౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు భారీ సంఖ్య లో మరణిస్తున్నాయని తెలియడంతో కృష్ణాజిల్లా జిల్లా పశు సంవర్ధక శాఖ అప్రమత్తమైంది. జిల్లాలోని ఫౌల్ట్రీ ఫారాల్లో ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా నలుగురు డిప్యూటీ డైరెక్టర్లు, 15 మంది సహాయక అధికారులు, 59 మంది వెటర్నరీ అసిస్టెంట్లు, 85 మంది పశు సంవర్ధకశాఖ సహాయకులు, 120 మంది పారా వెటినేరియల్స్ మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పౌల్ట్రీఫారాలను సందర్శించారు. వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫౌల్ట్రీ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఫౌల్ట్రీ ఉత్పత్తుల ధరలపై వ్యాధి ప్రభావం పడుతోందని, ధరలు తగ్గిపోవడంతో నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని పౌల్ట్రీ యజమానులు ఆందోళన చెందుతున్నారు.

మోపిదేవి, గుడ్లవల్లేరు మండలాల్లో కోళ్లల్లో ఈ తరహా వ్యాధిని వైద్యాధికారులు ఇటీవల గుర్తించారు. ఈనేపథ్యంలో జిల్లాలోని 5 లక్షల 43 వేల 729 నాటుకోళ్లలో అత్యధిక కోళ్లకు ఆర్‌డి వ్యాక్సిన్ వేశారు. కోళ్లకు వ్యాక్సినేషన్ కొనసాగిస్తున్నారు. ఫౌల్ట్రీ ఫారాల్లో లేయర్ కోళు (గుడ్ల ఉత్పత్తికి పెంచేవి) 37 లక్షల 9 వేల 351, బాయిలర్ కోళ్లు (మాంసం ఉత్పత్తికి పెంచేవి) 2 లక్షల 60 వేల 399 ఉన్నాయి. 2 వేల మందికిపైగా యజమానులు కోట్ల రూపాయల పెట్టుబడులతో ఫౌల్ట్రీలను ఏర్పాటు చేసి కోళ్లను పెంచుతున్నారు. పౌల్ట్రీల్లోకి వ్యాధి ప్రబలితే నష్ట తీవ్రత అధికంగా ఉంటుంది. ఈనేపథ్యంలోనే పశు సంవర్ధకశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పౌల్ట్రీలను సందర్శించి అనారోగ్యంగా ఉన్న కోళ్లకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

కోళ్ల ఉత్పత్తులపై ప్రభావం

కోళ్లకు అంతుబట్టని వ్యాధి ప్రబలిందనే ప్రచారం జరగడంతో వెంటనే పౌల్ట్రీ ఉత్పత్తుల ధరలపై ప్రభావం పడింది. మార్కెట్లో డిమాండ్ తగ్గిందని చెబుతూ కోడి గుడ్డు ధరలను రూ.6.20 నుంచి రూ.5లకు తగ్గించారు. రాబోయే రోజుల్లో గుడ్డు ధర మరింత తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్ (మిగతా 2లో)

హైడ్రామా

- ఎంపి చిన్ని, ఎంఎల్‌ఎ సౌమ్యకు అధిష్టానం షాక్

ప్రజాశక్తి - నందిగామ : పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్లు నందిగామ మున్సిపల్ చైర్మన్ పదవి ఎంపి, ఎంఎల్‌ఎలు సూచించిన అభ్యర్థులు కాకుండా వారిద్దరికీ షాకిస్తూ మూడో అభ్యర్థికి పదవి దక్కింది. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి కోసం ఇద్దరు పోటీ పడగా, చివరికి అది మూడో వ్యక్తికి దక్కింది. తాను సూచించిన అభ్యర్థి శాఖమూరి స్వర్ణలతకు ఇవ్వాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిపాదించారు. 8వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్‌లీడర్‌గా ఉన్న ఆమె పేరును ఎంపి తెరపైకి తీసుకొచ్చారు. అయితే ఎంపి సూచించిన అభ్యర్థిని కాదని 14వ వార్డు కౌన్సిలర్ కామసాని సత్యబతి పేరును నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య ప్రతిపాదించారు. ఈ క్రమంలో ఎంఎల్‌ఎ సౌమ్య ప్రతిపాదించిన అభ్యర్థిని పక్కనపెట్టి ఎంపి చిన్న సూచించిన అభ్యర్థి స్వర్ణలతకు టిడిపి అధిష్టానం బి ఫామ్ ఇచ్చింది. దీంతో ఎంఎల్‌ఎ సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంఎల్‌ఎ అయిన తనను కాదని ఎంపి సూచించిన అభ్యర్థిని ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నిస్తూ అధిష్టానం నిర్ణయానికి వ్యతిరేకంగా పావులు కదిపారు. టిడిపికి మద్దతు ఇస్తున్న వారందరినీ సోమవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో ఉంచుకుని కౌన్సిల్ సమావేశానికి వెళ్లకుండా నిలువరించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. దీంతో చైర్‌పర్సన్ పదవిపై టిడిపిలోనే రెండు గ్రూపులు ఏర్పడ్డాయి. అభ్యర్థి విషయంలో ఎంపి, ఎంఎల్‌ఎ మధ్య సఖ్యత లేకపోవడంతో అధిష్టానం ఆలోచనలో పడింది. ఈ తలనొప్పి ఎందుకని భావించిందో ఏమో తెలియదుగానీ ఆ రెండు పేర్లనూ పక్కనపెట్టి మధ్యేమార్గంగా 10వ వార్డు కౌన్సిలర్ మండవ కష్ణకుమారిని తెరపైకి తీసుకొచ్చింది. ఆమెను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రకటిస్తూ బీ ఫామ్ జారీ చేసింది. ఈవిషయం తెలిసిన తర్వాత కూడా ఎంఎల్‌ఎ సౌమ్య అసంతప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా బీఫామ్ లేకుండానే సత్యవతిని చైర్‌పర్సన్ బరిలో నిలిపేందుకు ఆమె సాహసం చేశారు. దీంతో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేరుగా రంగంలోకి దిగిపోయి పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ఎవరైనా పాటించి తీరాల్సిందేనని హుకుం జారీ చేసినట్లు తెలిసింది. అలా పాటించకుంటే "మీ ఇష్టం" అంటూ కూడా ఆయన ఒకింత కరువుగానే వ్యవహరించినట్లు సమాచారం. దీంతో వెనక్కి తగ్గిన సౌమ్య అధిష్టానం ప్రతిపాదించిన అభ్యర్థి కష్ణకుమారి అభ్యర్థిత్వానికి జైకొట్టినట్లు సమాచారం. కృష్ణకుమారికి ఇటు ఎంపి, అటు ఎంఎల్‌ఎ కూడా ఓకే చెప్పక తప్పలేదని తెలిసింది.

టిడిపిలో లుకలుకలు

నందిగామ నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎన్నిక విషయపై టిడిపిలో లుకలుకలు బయటపడుతున్నాయి. ఆ పార్టీ నియోజకవర్గ నేతలపై మరో గ్రూపు నేతలు అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ ఎన్నికపై కొందరు ఆశావహ కౌన్సిలర్లు అసంతప్తితో ఉన్నారు. తమకు పదవి ఇవ్వాలని కోరినా కనీసం ఇస్తామనిగానీ, ఇవ్వబోమనిగానీ చెప్పలేదంటూ అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలోనే టిడిపి నందిగామ పట్టణ అధ్యక్ష పదవికి ఏచూరి రామకష్ణ రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. 5వ వార్డు కౌన్సిలర్ అయిన తన భార్య ఏచూరి రత్నకుమారికి ఆయన చైర్మన్ పదవి ఆశించి భంగపడినట్లు తెలిసింది. ఏడు నెలల నుండి చైర్మన్ పదవి పోటీలో ఉన్నట్లు పార్టీ నేతల దృష్టికి తీసుకెళుతూనే ఉన్నా కనీసం స్పందించలేదన్న బాధను ఆయన తన సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు తెలిసింది.అందుకే చైర్మన్ ఎన్నిక తర్వాత ఆయన ఇంటికే పరిమితమైనట్లు తెలిసింది. నందిగామ నియోజకవర్గంలో పదవులు మొత్తం ఒకే సామాజిక వర్గానికి ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిగతా సామాజిక వర్గాలు అసంతప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. "పార్టీలో కష్టం మాది... పదవులు మాత్రం మీకా" అని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కౌన్సిల్ హాల్లో ఓటు వేసిన అనంతరం కొందరు కౌన్సిలర్లు అసంతప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పదవుల పంపకాల్లో సామాజిక న్యాయం కనిపించటం లేదని కొందరు టిడిపి నేతలే చర్చించుకుంటున్నారు. చైర్మన్ ఎన్నిక అనంతరం జరుగుతున్న పరిణామాలతో టిడిపి నేతలు ఎలా ముందుకు వెళ్తారనేది వేచి చూడాలి.

ఎలాంటి విభేదాలు లేవు : సౌమ్య

నందిగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య అన్నారు. చైర్మన్‌గా ఎన్నికైన మండవ కష్ణకుమారికి టిడిపి కార్యాలయంలో ఆమె స్వీట్లు తినిపించి సన్మానించారు. పార్టీ అధిష్టానం ఆదేశాలతో అందరూ కష్ణకుమారిని చైర్మన్‌గా ఎన్నుకున్నామని తెలిపారు టిడిపిలో అభిప్రాయ భేదాలు ఉన్నట్లు కొంత మంది ప్రచారం చేయటాన్ని ఖండించారు. టిడిపి కుటుంబంలో ఎటువంటి విభేధాలు లేవన్నారు. తన అభిప్రాయాలను పార్టీ అధిష్టానానికి వివరించానని తెలిపారు. వారు అన్నీ పరిశీలించి కష్ణకుమారి పేరును ప్రతిపాదించారని తెలిపారు.

నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కృష్ణకుమారి



నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా టిడిపికి చెందిన మండవ కష్ణకుమారి ఎన్నికయ్యారు. చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యురాలు, స్థానిక ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యతోపాటు 18 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఎన్నికలో ఎంఎల్‌ఎ సౌమ్యతో కలిపి 10వ వార్డు కౌన్సిలర్ కష్ణకుమారికి 15 మంది మద్దతు పలికారు. వైసిపి అభ్యర్థి ఓర్సు లక్ష్మికి కేవలం నలుగురు మద్దతు తెలిపారు. దీంతో చైర్‌పర్సన్‌గా కష్ణకుమారి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ ప్రకటించారు. ఎన్నికైటన్లు ధృవీకరణ పత్రాన్ని ఆమెకు అందజేశారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి 13 వార్డులను, టిడిపి ఆరు వార్డులను, జనసేన ఒక వార్డును గెలుచుకున్నాయి. ఆ తర్వాత టిడిపి నుండి ఒకరు వైసిపిలో చేరారు. చైర్‌పర్సన్‌గా వైసిపి నుండి ఎన్నికైన మండవ వరలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌గా మాడుగుల నాగరత్నం ఎన్నికయ్యారు. కొద్దికాలం తర్వాత వీరిద్దరూ మరణించారు. ప్రస్తుతం ఏడుగురు కౌన్సిలర్లు వైసిపిని వీడి టిడిపిలో చేరడంతో ఆ పార్టీ బలం 5 నుంచి 12కు పెరిగింది. జనసేన, స్థానిక ఎంఎల్‌ఎ ఓట్లు కలిపితే 14 ఓట్లు ఉన్నాయి. వైసిపిలో ఐదుగురికిగాను ఒకరు రాజీనామా చేయడంతో నలుగురే మిగిలారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్‌తో కలిపి ఆ పార్టీకి ఐదు ఓట్లున్నాయి. తాజాగా జరిగిన చైర్‌పర్సన్ ఎన్నికలో వైసిపికి కేవలం నలుగురు మద్దతు తెలపడం గమనార్హం. ఈ ఎన్నికపై గత రెండు రోజులుగా సాగిన హైడ్రామాకు తెరపడింది.

కానూరు ఎన్‌ఆర్‌ఐ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - కంకిపాడు : కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడప మున్సిపల్ పరిధిలోని కానూరులోని ఎన్‌ఆర్‌ఐ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థి గుర్రం వేణునాగ్ (18) ఉత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న వేణు నాగ్ హాస్టల్ రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని హాస్టల్ సిబ్బంది మృతుని తండ్రికి సమాచారం ఇచ్చారు. హాస్టల్ సిబ్బంది కథనం ప్రకారం... మంగళవారం ఉదయం నిద్ర లేపడానికి హాస్టల్ సిబ్బంది డోర్ కొట్టగా తీయలేదు. దీంతో వార్డెన్ బలంగా డోర్ ఓపెన్ చేసి చూడగా, వేణునాగ్ తన రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఉన్నాడు. ఈ విషయాన్ని హాస్టల్ సిబ్బంది కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. నాగ్‌ను కిందికి దింపి చూడగా షర్టు జేబులోని పర్సులో సూసైడ్ లెటర్ ఉంది.

మృతిపై అనుమానాలున్నాయి : మృతుని తండ్రి

సమాచారం అందుకున్న విద్యార్థి తండ్రి గుర్రం బాపనయ్య కుటుంబ సభ్యులతో కలిసి హాస్టల్‌కు వచ్చారు. తమ కుమారుడి మరణం విషయంలో ఎన్నో అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై విచారించి తగిన న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశాడు. గతంలో కొంతమంది విద్యార్థులు గేటు దూకి బయటకు వెళ్లగా తమ కుమారుడు చూసి ప్రిన్సిపాల్‌కు చెప్పాడని, దీనిని మనసులో ఉంచుకుని తమ కుమారుడిని ఆ వ్యక్తులు కావాలని ఇలా చేశారేమోనని అనుమానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పెనమలూరు ఎస్‌ఐ రమేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి లోకేష్‌కు ఎంపి శివనాథ్ స్వాగతం

ప్రజాశక్తి - విజయవాడ : రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసేందుకు మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఘన స్వాగతం పలికారు. రైల్వే బడ్జెట్లో ఎపిలోని రైల్వే ప్రాజెక్టులకు రూ.9,417 కోట్లు కేటాయించినందుకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపే నిమిత్తం మంత్రి లోకేష్ ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్వాగతం పలికారు. ఎంపిలు పుట్టా మహేష్ కుమార్, ఎంపి గంటి హరీష్ మాధుర్, రాజ్యసభ ఎంపి సానా సతీష్‌లతో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మధ్యాహ్నం 2 గంటలకు లోకేష్ గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి ఢిల్లీ చేరుకున్నారు.



'నవ మల్లెతీగ మీడియా డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : నవమల్లెతీగ మాసపత్రిక ప్రచురించిన 2025 మీడియా డైరీని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు మంగళవారం ఆవిష్కరించారు. ఆయనతోపాటు ఆలయ మేనేజర్ వెంకటాచారి ఉన్నారు. అలాగే ఈ డైరీని విజయవాడ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు గుణ్ణం రామకష్ణకు 'మల్లెతీగ' బాధ్యులు సూర్యారావుపేట పోలీసు స్టేషన్ ప్రాంగణంలోని ఎడిసిపి కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టులు యేమినేని వెంకటరమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్, ఆనంద్, కుర్రా సురేష్ బాబు, జి.వి.రంగారెడ్డి పాల్గొన్నారు.



'చిత్తడి నేలలను రక్షిద్దాం - జీవవైవిద్యాన్ని కాపాడదాం'

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని ఎకెటిపిఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం' నిర్వహించారు. దీనిలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ సమన్వయ కర్త డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్తడి నేలలు జీవ వైవిధ్యం, పర్యావరణాన్ని కాపాడడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు 'హ్యాపీ లైఫ్ ఫౌండేషన్' వారి ఆర్థిక సహకారంతో బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో సాంఘికశాస్త్రం, తెలుగు, ,బయాలజీ సైన్స్ ఉపాధ్యాయులు నరసింహారావు, సంధ్యా వాణి, శివ, భరతలక్ష్మి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల గొంతుక పిడిఎఫ్

ప్రత్యక్షంగా ఆ ఉద్యమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. 2007 నుండి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించారన్నారు. కె.యస్.లక్ష్మణరావు 2007, 2009లలో టీచర్ ఎంఎల్‌సిగా, 2019లో గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిగా గెలుపొంది కష్ణా-గుంటూరు జిల్లాల్లో నిర్మాణాత్మక కషి చేశారన్నారు. అన్ని తరగతుల అభిమానం పొందడంతోపాటు రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి నిజాయితీతో, నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేశారు. ఈనెల 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో లక్ష్మణరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు నిర్మాణాత్మకమైన పాత్ర పోషించి అనేక సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారాన్ని కషి చేసినట్లు చెప్పారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సంఘాలు ఐక్యతతో పని చేసి లక్ష్మణరావు విజయానికి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో యుటిఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షౌకత్ హుస్సేన్ బి, కనకారావు, రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జె.లెనిన్ బాబు, ఐలు రాష్ట్ర నాయకులు ఆర్.వెంకట్‌రావు, సిఐటియు జిల్లా నాయకులు వై.నరసింహారావు, మాదల వెంకటేశ్వరరావు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరావు, పంచకర్ల రంగారావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పౌల్ట్రీకి 'కొక్కిరి' దెబ్బ

ఒడిదుడుకులతో బాయిలర్ కోళ్ల పెంపకం 4.50 లక్షల నుంచి 2.60 లక్షలకు పడిపోయింది. బ్యాచ్‌ల వారీగా ప్రతి 50 రోజులకు బాయిలర్ కోళ్లను విక్రయిస్తారు. తెగులు సోకుతుందనే ఆందోళనతో అనేక మంది కోడి పిల్లలను సరఫరా చేసే హ్యాచరీలకు ఆర్డర్లను రద్దు చేసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో మార్కెట్లో చికెన్ ఉత్పత్తి తగ్గిపోయి అనూహ్యంగా ధరలు పెరుగుతాయని చికెన్ దుకాణాల యజమానులు చెబుతున్నారు.

వ్యాధి నియంత్రణకు చర్యలు

ఎన్.సిహెచ్.నరసింహులు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. వ్యాధి నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నాం. పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి నాటు కోళ్లకు వ్యాక్సిన్ అందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో పౌల్ట్రీఫారాలను అధికారులు సందర్శిస్తున్నారు. యజమానులకు తగిన సూచనలు ఇస్తున్నాం. అనారోగ్యంగా ఉన్న కోళ్ల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణకు వైరాలజీకి పంపుతున్నాం.

ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు

విద్యార్థులకు కలెక్టర్ లక్ష్మీశ ఉద్బోధ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు ఎంతో కీలకమని, బాగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత కోర్సుల దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి..లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. ఇష్టపడుతూ చదవడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు, సిబ్బంది చేస్తున్న కషిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని కస్తూరిబాయిపేట సాంఘిక సంక్షేమ వసతి గహాన్ని సందర్శించారు. ఏఒక్క విద్యార్థీ పరీక్షల్లో ఫెయిల్ కాకుండా ప్రతిఒక్కరిపైనా ప్రత్యేకంగా దష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట హాస్టల్ వార్డెన్ కష్ణకుమారి ఉన్నారు.

పోలీస్ సిబ్బందికి హెల్త్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : 1991 బ్యాచ్‌కి చెందిన ఎస్సైలు (ప్రస్తుత డిఎస్‌పిలు) ల ఆధ్వర్యంలో 25 ప్రముఖ హాస్పిటల్స్, 100 మంది ప్రముఖ డాక్టర్ల సహకారంతో పోలీస్ సిబ్బందికి మంగళవారం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి హెల్త్ కార్డులను అందజేశారు. అనంతరం పోలీస్ వారికి సేవ చేయాలని ముందుకు వచ్చిన డాక్టర్లను సిపి అభినందించి మెమెంటో, పుష్ప గుచ్ఛంతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి, కెజివి.సరిత , ట్రైనీ ఐపిఎస్ మనీషా తదితరులు పాల్గొన్నారు.

ఇన్ ది కోర్ట్ ఆఫ్ ది ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి, విజయవాడ

ఇ.పి. 16/2022 ఇన్ ఓ.యస్. నె. 863/2015

బిట్వీన్

శ్రీమతి కొమ్మెజు లక్ష్మి విజయకుమారి, భర్త : పాండురంగారావు, హిందు, వయస్సు 48 సం॥లు, గృహిణి, ఆర్/ఓ. కౌతా వారి వీధి, పూర్ణానందంపేట, విజయవాడ ... డిక్రీ హోల్డర్

మరియు

1) షేక్ అస్మిత్
2) షేక్ అస్లామ్, తండ్రి: నాట్‌నోన్, ముస్లిమ్, వయస్సు 30 సం॥లు, డోర్ నెం. 16-5-18, సంజీవరావు వీధి, పూర్ణానందంపేట, విజయవాడ ... జడ్జిమెంట్ డెటార్

నోటీస్ టు ది 2వ రెస్పాండెంట్

పై నెంబరు కేసులో కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం 2వ జెడిఆర్‌కు నోటీసు నిమిత్తం వాయిదా ది.17-2-2025 తేదీకి వాయిదా అయివున్నది. కావున 2వ జెడిఆర్ ఆ రోజు ఉదయం 10-30 గం.లకు కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచు కొనవలెను. లేనిచో సదరు కేసు ఈ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా సదరు తెలియజేయడమైనది.

విజయవాడ.
ది.4-2-2025

ఇట్లు
ఎస్.బాలగోపాల్,
అడ్వకేట్ ఫర్ జెడిఆర్

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

E.P. NO. 5 OF 2023 IN
O.S. No. 272 OF 2011

బిట్వీన్

శ్రీమతి తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ, స్టూడెంట్స్ హోమ్ ట్రస్ట్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ సెక్రటరీ, యాబులూరి లోకనాథ శర్మ .... డిక్రీ హోల్డర్

మరియు

దామరాజు వెంకట మహిసుత శర్మ మరియు ఇతరులు ....జడ్జిమెంట్ డేటార్స్

To:

జడ్జిమెంట్ డేటార్-1:

దామరాజు వెంకట మహిసుత శర్మ, S/o. లేటు హనుమంతరావు, హిందూ, వయసు 60 సం॥లు, రెసిడెంట్ ఆఫ్. 3వ ఫ్లోర్, సత్యలక్ష్మి అపార్ట్‌మెంట్స్, వెంకటేశ్వరరావు స్ట్రీట్, గవర్నర్ పేట్, విజయవాడ - 520 002.

పై నెంబర్ ఎగ్జిక్యూషన్ పిటీషన్ లో 1 వ జడ్జిమెంట్ డేటార్ అను వారికి నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 28.02.2025 వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష కమున పై నెంబర్ గల ఎగ్జిక్యూషన్ పిటీషన్ తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 28.02.2025

విజయవాడ.
ది.30.01.2025.

సోము కృష్ణమూర్తి,
అడ్వకేట్,
డోర్ నెం.29-37-64,
ఏలూరు రోడ్, విజయవాడ 2.

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి, గన్నవరం కోర్టులో
ఇ.పి.నెం. 19/2019 ఓ.యస్.నెం. 157/2013

బిట్వీన్

తూమాటి స్టాలిన్‌బాబు .... డి.హెచ్‌ఆర్

అండ్

జొన్నల సాంబిరెడ్డి ... జె.డిఆర్.

టు :

జెడిఆర్ : జొన్నల సాంబిరెడ్డి, తండ్రి : (లేటు) వెంకటరెడ్డి, డోర్ నెం. 4-18/2, తేలప్రోలు గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా- 521109 ఆం.ప్ర.

పై నెంబరు ఇ.పి. పిటీషన్‌లో ప్రతివాది / జెడిఆర్ అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను ఇ.పి. నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, ఇ.పి. షెడ్యూలు ఆస్తిని అడ్వకేటు కమీషనర గారి సమక్షంలో మండల సర్వేయర్ గారు కొలిచే నిమిత్తం, శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసులు ఇవ్వడమైనది. సదరు నోటీసుల ప్రకారం ది. 11-02-2025 న ఉదయం 10-30 గ.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పై నెంబరు దావాలోని ఇ.పి. 19/2019లో మండల సర్వేయర్ గారు షెడ్యూలు ఆస్తిని కొలుచు నిమిత్తం మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 11-02-2025

ఇట్లు
పాల్ పైడిముక్కల,
న్యాయవాది, విజయవాడ.
సెల్ : 99890 85279

దస్తావేజులు వరదలలో పోయినవి

నేను విజయవాడ భవానీపురం, హెచ్‌బి కాలనీ, HIG100 లో ఉంటున్నాను. 2024 సెప్టెంబర్ 1వ తేదీన వచ్చిన వరదలలో హైదరాబాద్ ఘట్‌కేసర్ ఎస్.ఆర్.ఓ.లో రిజిస్ట్రేషన్ కాబడిన దస్తావేజు నెం. 10527/2006 డాక్యుమెంట్స్ వరదలలో పోయినవి.

వి.జనార్ధనరావు
సెల్ నెం. 99850 50304

ప్రకటన

మా క్లయింట్ మోదుగు (లేటు) ఆదియ్య గారి కుమారుడు మోదుగు అర్జునరావు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తి మా క్లయింట్ మోదుగు అర్జునరావు గారి భార్య మోదుగు జ్యోతి ద్వారా రిజిష్టరు దఖలు దస్తావేజు నెం. 256/2025, తేదీ : 18-1-2025గా పొందివున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన లింక్ దస్తావేజు, దఖలు దస్తావేజు నెం. 15352/2024 తేది : 10-09-2024 వారి ఆధీనంలో పోగొట్టుకున్నారని మాకు తెలియజేసినారు.

షెడ్యూలు ఆస్తి వివరాలు : ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, జి.కొండూరు మండలం, వెల్లటూరు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన వెల్లటూరు గ్రామ రెవెన్యూ ఆర్.యస్.నెం. 150-1ఎ, డోర్ నెం. 5-51/సి, అసెస్మెంటు నెం. 584రు గా గల ఆర్‌సిసి డాబా ఇల్లు ఆస్థి చ.గ. 100కు హద్దులు తూర్పు : జాయింటు దారి, దక్షిణం : మోదుగు వేలిసిన్ రావు గారి ఇల్లు, స్థలం, పడమర : మోదుగు సుందరం గారి ఇల్లు, స్థలం, ఉత్తరం : మోదుగు జ్యోతి గారి స్థలము. ఎ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు విజయవాడ నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేయుచున్నాము.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.

గ్రామపంచాయతీ కార్యాలయము, గొల్లపూడి

ఆర్.ఓ.సి. నెం. 04/2025, **తేది : 04-02-2025**

టెండరు నోటీసు

ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయతీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతిపై వ్యక్తులను సప్లయ్ చేయుటకు మరియు ఇతర పనులకు ది. 11-2-2025 ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 3-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లు స్వీకరించుటకు లేక తిరస్కరించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారం పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	చెల్లించవలసిన ధరఖాస్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా నిర్వహణ, వీధి దీపముల నిర్వహణకు మొత్తం 225 మంది వ్యక్తులు సప్లయ్ చేయుట.	ది.01-04-2025 నుండి ది. 31-3-2026 వరకు	రూ.5,000/-

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3) ఏజెన్సీకి ఎటువంటి అడ్వాన్సులు ఇవ్వబడవు.

సం/- యం.స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గొల్లపూడి.

గ్రామపంచాయతీ కార్యాలయము, గొల్లపూడి

ఆర్.ఓ.సి. నెం. 06/2025, **తేది : 04-02-2025**

టెండరు నోటీసు

ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయతీనకు అవసరమైన వాటర్ సప్లయ్ పైపులైన్ రిపేర్లకు కావాల్సిన సామాగ్రి సరఫరా చేయుటకు 12-2-2025 ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 3-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లు స్వీకరించుటకు లేక తిరస్కరించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారం పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	కాలము	చెల్లించవలసిన ధరఖాస్తు
1.	వాటర్ సప్లయ్ పైపులైన్లు రిపేరు చేయుటకు కావాల్సిన సామాగ్రి సరఫరా చేయుటకు	ది.01-04-2025 నుండి ది. 31-3-2026 వరకు	రూ.5,000/-

గమనిక : 1) గతంలో వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- యం.స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గొల్లపూడి.

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, దళితులు, బడుగు బలహీనవర్గాలకు ఏమాత్రం ఉపయోగపడని కేంద్ర బడ్జెట్‌ను ప్రతిఒకరూ వ్యతిరేకించాలని ఏపి కౌలు రైతుల సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియ చేసి,బడ్జెట్ ప్రతులు తగలపెట్టి అనంతరం జరిగిన కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ బడ్జెట్లో పెదవర్గాలకు ఎంతోకొంత ఉపయోగపడుతుందని అనుకుంటే, కొత్త సీసాలో పాత మందులాగా ఉందని విమర్శించారు..ఎంతోకాలంగా రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని రైతులు పోరాటం చేస్తుంటే, తాను హామీ ఇచ్చిన, వాగ్దానం చేసిన వాటిని కూడా అమలు చేయటం లేదన్నారు.ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకంలోవాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించకుండా, వ్యవసాయం చేయని వారికి ఇస్తున్నారన్నారు. సిఐటి యు జిల్లా కోశాధికారి బూర సుబ్రమణ్యం మాట్లాడుతూ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వమని పోరాటం చేస్తుంటే ఆ విషయం గురించి ప్రస్తావన లేకపోగా, వున్న కార్మికుల చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వై.మధు, కౌలు రైతుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నారాయణ, సిఐటియు నాయకులు మాదల వెంకటేశ్వరరావు, పి.ధనశ్రీ, జి.కుమారి, వై.నరసింహారావు, సిహెచ్ జయరావు, కె.శర్మ, కరిముల్లా, వాకా రామచంద్రరావు, కొండలబాబు, టి.చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గుడివాడ : టిప్పర్ ఢీకొని సైక్లిస్టు మృతిచెందిన సంఘటన గుడివాడ మార్కెట్ సెంటర్ వద్ద చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ఓ వ్యక్తి మార్కెట్ సెంటర్ వద్ద సైకిల్ పై వెళుతున్న క్రమంలో అతివేగంగా వస్తున్న టిప్పర్ వ్యక్తిని ఢీకొనడంతో, సైక్లిస్ట్ ఘటనా స్థలంలోనే మతి చెందాడు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ప్రమాదంలో మతి చెందిన సైక్లిస్టు భౌతికకాయాన్ని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పుల్లేరు కాల్వలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరులో ఫ్లోరా స్కూల్ సమీపాన వంతెనపై కూర్చుని ప్రమాదవశాత్తు పుల్లేరు కాల్వలో పడి యువకుడు మతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పట్టణ ఎస్సై విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం కూలీపనులు చేసుకుని జీవించే సుందర య్య నగర్కు చెందిన యద్ద రాంబాబు (25) మధ్యాహ్న సమయంలో ఫ్లోరాస్కూల్ జంక్షన్ వద్ద వంతెనపై కూర్చుని ప్రమాదవశాత్తు కాల్వలో పడిపోయాడు. గమనించిన స్థానికులు కాల్వలో దిగి వెతికి మతదేహాన్ని బయటకు తీశారు. సమాచారం మేర ఘటనా స్థలానికి చేరుకుని మతుని తండ్రి అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లి సెంటర్ సమీపంలో కార్ వెనక సీట్లో ఉన్న ఒక మహిళ వద్ద బ్యాగ్ చోరీ చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు గన్నవరం సీఐ బి.వి శివప్రసాద్ మంగళవారం తెలిపారు. చోరీ కాబడిన బ్యాగులో ఆరు బంగారపు గాజులు, బంగారు చైన్, ఎరుపు రంగు రాళ్ల గల పూసలదండ, ఐఫోన్, 13 ప్రొ మాక్స్, నగదు 20, వేల రూపాయలు ఉన్నట్టుగా ఇటీవల కేసు నమోదు అయిందన్నారు. గన్నవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ చలసాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో గన్నవరం సీఐ శివ ప్రసాద్, ఎస్సై ఎం.ప్రేమకుమార్ రెండు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఉయ్యూరుకు చెందిన అబ్దుల్ షబ్బీర్, గుడివాడకు చెందిన చల్లా మణికంఠలను గన్నవరం వెంకటేశ్వర థియేటర్ సెంటర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరాన్ని అంగీకరించడంతో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డ టోల్గేట్ వద్ద మంగళవారం అక్రమంగా తరలిస్తున్న రెండు లారీల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకొని అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. విజిలెన్స్ అధికారులు టోల్గేట్ వద్ద ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తుండగా మచిలీపట్నం వైపు నుండి హైవే మీదుగా హిందూపురం కర్ణాటక వైపు వెళుతున్న రెండు లారీలు అనుమానస్పదంగా ఉండడంతో వాటిని అడ్డుకొని తాసిల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. రెవెన్యూ పిడిఎస్ డిప్యూటీ తాసిల్దార్ ఖాసిం బాబు, అవనిగడ్డ తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు వాటిని పరిశీలించి ఒక లారీలో ఉన్న 250 కింటాళ్ల పిడిఎస్ రేషన్ బియ్యంగా గుర్తించగా మరో లారీలో సీఎంఆర్ బియ్యం ఉన్నట్లు వాహనదారుడు రికార్డు చూపగా వాటిని తనిఖీ నిమిత్తం పంపినట్లు ఖాసింబాబు తెలిపారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్డీఓ సాల్మన్ రాజు అన్నారు. సోమవారం నుంచి ఈనెల 20 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించారు. జిల్లాలో 78 జనరల్, 15 ఒకేషనల్ కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈసందర్భంగా పరీక్షలపై పలు సూచనలు చేశారు. కమిటీ సభ్యులు నరసింహారావు, నాగరవి, రమణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ అభివృద్ధికి చర్యలు : రాము

ప్రజాశక్తి-గుడివాడ: రాబోవు ఐదేళ్లలో గుడివాడ నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలోకి తీసుకువెళ్లేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీనిచ్చారు. మంగళవారం స్థానిక విజయవాడ రోడ్డులోని సాయి నగర్‌లో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే రాముకు వివరించారు. కాలనీ ఏర్పడి 35 ఏళ్ల గడిచిన నేటివరకు రోడ్లు వెయ్యలేదని, వీధిదీపాలు సరిగ్గా పనిచేయడం లేదని స్థానికులు ఎమ్మెల్యే రాము దష్టికి తీసుకువచ్చారు. తక్షణమే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము సాయి నగర్ కాలనీలోని వీధిలైట్లను మరమత్తులు చెయ్యాలని ఆదేశించారు. వచ్చే జూలైలోపు కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణ సమస్యను పరిష్కరిస్తానంటూ స్థానికులకు ఎమ్మెల్యే రాము హామీ యిచ్చారు. అనంతరం చెంచుపేట, రైలు పేట ఏరియాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో స్థానిక టిడిపి నాయకులు పైడిముక్కల వంశీ, నీరుడు సురేష్, అమీర్ భాష, మీరావలి, నాని, తదితరులు పాల్గొన్నారు.

రేపు గుడ్లవల్లేరు మండల సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6 తేదీ గురువారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టి.విజయసారథి తెలిపారు. ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎడ్యు ఫెయిర్ వంటి కార్యక్రమాలు తోడ్పడతాయని విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు అన్నారు. గన్నవరం మండలం ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్లో రెండు రోజుల పాటు జరిగే ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన అనేక మోడల్స్ వర్లు దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేదిగా ఉన్నాయని వీసీయస్ అండ్ టిఎ గవర్నమెంట్ బాడీ కన్వీనర్ గోగ సాంబశివరావు అన్నారు. గవర్నింగ్ బాడీ సభ్యులు అరుమళ్ల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన అయోధ్య రామ మందిరం, మక్కా, చర్చ్, వాటర్ సైకిల్, నెయిల్ బెడ్, మ్యాజిక్ కాయిన్ బాక్స్, సీజన్స్, న్యూటన్స్ క్రాడిల్, స్ట్రీట్ లైట్, యాసిడ్ రైన్స్, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, ఎర్త్ గ్రావిటీ మరియు డ్రిప్ ఇరిగేషన్ వంటి ప్రాజెక్ట్ అందర్నీ అలరించాయి. బుధవారం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ తెలిపారు.






శ్మశానవాటిక సమస్యపై గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం రుద్రవరం గురుకుల పాఠశాల వద్ద గల శ్మశానం వద్ద శారదానగర్ (రంగనాయకమ్మ పేట)కు చెందిన వందలాది మంది గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా సమాధి నిర్మించడమే కాకుండా దుర్భాషలాడుతూ తన అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు మూడు గంటల పాటు నిర్వహించిన ఈ ధర్నా వల్ల ట్రాఫిక్ స్తంభించి పోయింది. విషయం తెలుసుకున్న తాలూకా పోలీసులు ధర్నాను ఆపేయాలని దురుసుగా ప్రవర్తించడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మచిలీపట్నం తహసీల్దార్ మధుసూదనరావు ధర్నా వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

పాల్ఎజ్రా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ కాలనీలో కల్వరి సన్నిధి వ్యవస్థాపకులు దైవజనులు బ్రదర్ పాల్ ఎజ్రా శాస్త్రి విగ్రహాన్ని దళిత సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకర్‌లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల్ ఎజ్రా చేసిన మంచి పనులను కొనియాడారు. దైవజనులు, ప్రముఖ రాజకీయ నాయకులు బ్రదరు పాల్ ఎజ్రా శాస్త్రి చేసిన సేవ పరిచర్యను గూర్చి ఘనంగా నివాళ్ళులర్పించారు ఈ కార్యక్రమంలో లాయర్ జాలాది విద్య సాగర్, జడ్జ్ ఎన్.ఎం రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలి


తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా తడి-పొడి చెత్తను పారిశుధ్య సిబ్బంది వేర్వేరుగా సేకరించాలని, వేర్వేరు బిన్స్‌లో తడి-పొడి చెత్తను వేరుచేసి అందించే విషయంపై ప్రజలకు కూడా సచివాలయ స్థాయిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డీకే బాలాజీ, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజుతో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ పాత రామన్నపేటలో పర్యటించారు. నగరంలో ఇంటింటికీ వెళ్లి మున్సిపల్ సిబ్బంది తడి-పొడి చెత్తను సేకరిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. కొన్నిచోట్ల తడి పొడి చెత్తను ఒకే డస్ట్ బిన్‌లో వేయడాన్ని చూసి మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలకూ చెత్తను వేరుచేసి అందించే విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ మునిసిపల్ సిబ్బంది గహాల నుంచి తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వ్యర్థాల నిర్వహణ విషయంలో క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. వార్డు సచివాలయం యూనిట్‌గా సిబ్బంది.. ప్రజలకు చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలని, మనిషి ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు విలుకల్పించే స్వచ్ఛత ప్రాధాన్యాన్ని తెలియజెప్పాలని ఆదేశించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చేసిన ఏర్పాట్లు కూడా మంచి ఫలితాలిస్తున్నాయని, ఇదే విధమైన పర్యవేక్షణను ముందు కూడా కొనసాగించాలన్నారు. హాట్‌స్పాట్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను పరిశీలించి కలెక్టర్ బాలాజీ సంతృప్తి వ్యక్తం చేశారు. 45వ డివిజన్ సబ్జైల్ వెనుకభాగంలో వర్షాకాలంలో డ్రెయిన్ ముంపునకు గురవుతున్న నేపథ్యంలో డ్రెయిన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

లక్ష్మణరావును గెలిపించాలని కరపత్రాలు పంపిణీ



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణ, గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్ లక్ష్మణ రావును గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజా కార్మిక కర్షక నిరుద్యోగుల గొంతుక పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ లక్ష్మణరావు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వివి.రాంప్రసాద్, రావేళ్ళ శేషు, దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇండియా లేబర్ లైన్ చైతన్య ప్రచార రథ యాత్ర



విజయవాడ : దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఇండియా లేబర్ లైన్ సంయుక్తంగా ఇండియా లేబర్ లైన్, చైతన్య ప్రచార రథయాత్రను నగరంలో మంగళవారం ప్రారంభించారు. సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె.రమ్య శ్రీ మాట్లాడుతూ, ఇండియా లేబర్ లైన్ ద్వారా కొన్ని వేల మంది కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్మిక సమస్య కూడా పరిష్కారమవుతుందని చెప్పారు. ఈ ఉచిత హెల్ప్ లైన్ నంబర్ 1-800-833-9020, ఈ సదవకాశాన్ని కార్మికులందరూ తప్పని సరిగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం లేబర్ లైన్ గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. విజయవాడ లేబర్ లైన్ ఫీల్డ్ ఆఫీసర్లు ఈశ్వర్, కనకదుర్గ పాల్గొన్నారు.

22 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - మైలవరం : అక్రమంగా తరలిస్తున్న 22 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 6 ఏ కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ అబ్దుల్ దరియా మంగళవారం తెలిపారు. తహశీల్దార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తగూడెం గ్రామం నుండి ఇబ్రహీంపట్నంకు టాటా ఏస్ వాహనంలో 44 బస్తాలు (22 క్వింటాళ్లు) సోమవారం రాత్రి తరలిస్తుండుగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా టాటా ఏస్ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. టాటా ఏస్ వాహనం నడుపుతున్న డ్రైవర్ బచ్చనబోయిన వెంకటరావు గురజాల మండలం పల్నాడు జిల్లాగా గుర్తించామన్నారు. భద్రత నిమిత్తం మైలవరం టౌన్‌లో గల ఎఫ్‌విషాప్ నంబర్ 4కు తరలించామన్నారు. ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న రేషన్ బియ్యం బస్తాలపై సీలు కూడా తొలగించకుండా వచ్చిన రేషన్ బియ్యం బస్తాలను అలాగే తరలించటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. డీలర్లు రేషన్ మాఫియా కుమ్మక్కై అర్హులకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తింపు కార్డుతో ప్రయోజనాలు

ప్రజాశక్తి - తిరువూరు : రైతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు కార్డులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని తిరువూరు మండల వ్యవసాయ అధికారి పి.పద్మ అన్నారు. తిరువూరు మండలంలోని చింతలపాడు ఎరుకపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రబి వరిలో తీసుకోవలసిన కలుపు నివారణ చర్యలు, ఎరువులు వినియోగం, నీటి యాజమాన్యంపై రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం రైతు గుర్తింపు కార్డు వల్ల కలిగే ప్రయోజనాలను ఎఒ రైతులకు వివరించారు. రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులకు ఆధార్ కార్డు తరహాలో 11 అంకెలతో కూడిన ప్రత్యేక యూనిక్ సంఖ్యతో గుర్తింపు కార్డు ఇస్తారని తెలిపారు. ఈ ప్రత్యేక గుర్తింపు కార్డు కలిగిన రైతులకు వ్యవసాయ సూచనలు, ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు సమాచారం, రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు నేరుగా అందుతాయని పద్మ పేర్కొన్నారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డుతో లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్‌తో ఆయా గ్రామంలోని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

మత సామరస్యానికి ప్రతీక గుణదల మేరీమాత



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దక్షిణ భారతదేశంలో అతిపెద్ద రెండో కతోలిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదలమాత పుణ్యక్షేత్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని శ్రీకాకుళం మేత్రాసనం, భారత మిత్రం సంపాదకులు ఫాదర్ చల్లా డేవిడ్ అన్నారు. లూర్థుమాత మహోత్సవాల నవదిన ప్రార్థనలలో భాగంగా మంగళవారం సాయంత్రం జరిగిన ఐదో రోజు నవదిన ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ మరియమాత భక్తులచేత మహిమల మాతగా గౌరవించబడుతుందని తెలిపారు. మహెూన్నతుడైన యేసుప్రభువును అందించిన మాతృమూర్తి మరియమాత అని చెప్పారు. గుణదల కొండపై కొలువైన లూర్థుమాత అశేష జనావాళిని ప్రభువు చెంతకు చేరుస్తూ మన విన్నపాలు క్రీస్తుకు తెలియజేయటం జరుగుతుందని అన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ లూర్థుమాత తిరునాళ్లకు నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో వివిధ ప్రాంతాల నుండి యాత్రికులు వెల్లువలా తరలివచ్చి అమ్మ దీవెనలు పొందుతున్నారని అన్నారు. పుణ్యక్షేత్రం ప్రధాన చర్చి నుండి ముఖ్యఅతిథి ఫాదర్ చెల్లా డేవిడ్, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ జయరాజు స్వామి, ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువుల దివ్యసత్ప్రసాదంతో యాత్రికులు కలిసి కొండపైకి చేరుకున్నారు. అనంతరం లూర్థుమాత స్వరూపం వద్ద 'సమిష్టి దివ్యపూజాబలి' సమర్పించారు. నిరుపేదలు, అనాథుల, శరణార్థుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అకర్ జనరల్ రెవ. మేశపాం గాలియేలు, పాదర్ జాన్పటర్, పావర్, సువీక్ రా జు తదితర గురువులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహన



మాట్లాడుతున్న కె.ప్రియాంక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో కొండపల్లి ఖిల్లా రోడ్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశ, ఆరోగ్యకార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలన్నారు. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలైపోతున్నారని, సరైన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చని, మత్తు పదార్థాల వలన విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరైన అవగాహన, కౌన్సిలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చని అన్నారు. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ ఉపయోగించాలనే అతి నియంత్రిత కోరికతో ఎక్కువ సమయం కేటాయించడం ద్వారా ఇతర ముఖ్యమైన జీవన మనుగడను దెబ్బతీస్తుందని తెలిపారు. ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు ఇలాంటి సమస్యలతో ఉన్నవిద్యార్థులకు, యువతకు పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాసకేంద్రం, నూజివీడు మండలం పొలసానపల్లిలో ఏర్పాటు చేసిన 'బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని' ఉచితంగా సంప్రదించవచ్చని సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9490492020 అని అన్నారు. అనంతరం కొండపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆర్.పద్మావతి మాట్లాడుతూ నవజీవన్ బాల భవన్ వారు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినయించ దగ్గ విషయం అని, వారి సేవలను ఉపయోగించుకోవాలని, కమ్యూనిటీలో అలాంటి వారిని గుర్తిస్తే నవాజీవన్ వారికి తెలియచేయాలని కోరారు. కొండపల్లి సచివాలయం మహిళా పోలీస్ పి.రమాదేవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పైసలిస్తేనే పని చేస్తున్నారు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రైతు నిరసన



నందిగామ సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతు చంద్ర మురహరి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందని నందిగామకు చెందిన రైతు చంద్ర మురహరి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రైతు చంద్ర మురహరి నందిగామ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నందిగామ సబ్ రిజిస్టర్‌కు ఫిర్యాదు చేశారు. దస్తావేజు డాక్యుమెంట్ రైటర్స్, సిబ్బంది ముడుపులు తీసుకుని ఒరిజినల్ డాక్యుమెంట్ మాయం చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. నకిలీ సంతకాలతో అగ్రిమెంట్ రాసి కోట్ల రూపాయల విలువైన భూములను స్టాంపు రైటర్స్ కబ్జా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నెలల తరబడి తిరుగుతున్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనులు చేయటం లేదని, పైసలు ఇస్తేనే పని చేస్తున్నారని విమర్శించారు. డాక్యుమెంట్ వ్యవస్థ రద్దు చేసి ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. తనకు న్యాయం చేయకపోతే ప్రజా సంఘాలను కలుపుకుని ఆందోళన చేస్తానని హెచ్చరించారు.

ఆరోగ్యం, మానసిక వ్యాధులపై అవగాహన



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పది నెలలుగా ఇబ్రహీంపట్నం మండలంలో వాసవ్య మహిళా మండలి కమ్యూనిటీ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం, లీవ్ లవ్ ఫౌండేషన్, హెచ్ఐఎల్ లిమిటెడ్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ ప్రాజెక్టు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాల్లో భాగంగా గాజులపేట ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు ఎఎన్ఎంలకు పారామెడికల్ సిబ్బందికి మానసిక అనారోగ్యం, మానసిక వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, సాధారణ మానసిక అనారోగ్యాలు, తీవ్ర మానసిక అనారోగ్యాలకు ఉండే లక్షణాలను వివరించారు. పది నెలలుగా ఇబ్రహీంపట్నం మండలంలో 407 కేసులను గుర్తించడం జరిగిందని వారిలో ఎక్కువమంది డిప్రెషన్, ఆందోళన, క్రిజోఫినియా, సైకోసిస్ డిజార్డర్, పోస్ట్ ట్రమేటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఆత్మహత్య ఆలోచనలు వంటి వాటితో బాధపడుతున్న వారిని ప్రభుత్వ చికిత్స, కౌన్సిలింగ్ సేవలు అందించేలా చేశామని, భారత ప్రభుత్వ టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 సేవలపై అవగాహన కల్పించి టెలి కౌన్సిలింగ్ కొండేలా అవగాహన కల్పించామని ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రామారావు తెలిపారు. . ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది మెంటల్ హెల్త్ ప్రోగ్రాం సిబ్బంది పాల్గొన్నారు.



బాలోత్సవం పోస్టరును ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : ఈ నెల 22న జరగనున్న తిరువూరు బాలోత్సవం కరపత్రాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఇఒ) ఎ.శ్యామ్ సుందరరావు మంగళవారం తిరువూరులోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి ఇటువంటి బాలోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బాలోత్సవం నిర్వాహక సభ్యులు ఎం.హరికృష్ణ, ఎల్.గంగాధర్, కె.పాపారావు, పి.శీనయ్య, పి.శోభనబాబు, పి.రామకృష్ణ, సత్యనారాయణ, ఎం.ర మేష్ పాల్గొన్నారు.

ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని రోలుపడి గ్రామ సచివాలయాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శి మినహా మిగిలిన సిబ్బంది విధులకు గైర్హాజరవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ రికార్డులు పరిశీలించి సిబ్బంది గైర్హాజరుపై చర్యలకు ఆదేశాలు జారీచేశారు. రాజీవ్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రం పరిసరాల పరిశుభ్రత లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తపరిచారు. మురుగు నీరు నిలిచిపోయి నాచు పట్టడం, గడ్డి, పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉండటంతో వెంటనే శుభ్రప రచాలని ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.

రావి చెట్టు కొమ్మల తొలగింపుపై ఆగ్రహం

ప్రజాశక్తి - వత్సవాయి : తిరుణాలకు సంబంధించి దేవస్థానానికి దీపాలంకరణ చేసే సమయంలో ఇబ్బందిగా ఉంటున్న నేపథ్యంలో చెట్టు కొమ్మలను తొలగించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కానీ నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న తిరునాళ్ల కోసం విద్యుత్ దీపాల అలంకరణ పేరుతో చెట్టు కొమ్మలను నరికి వేయటంపై యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం ప్రారంభం అవటంతో దేవస్థానం పరిసర ప్రాంతాల్లో చెట్టు నీడలేకుండా కొమ్మలు కొట్టి వేశారని విమర్శిస్తున్నారు.

11 నుంచి తిరునాళ్ల

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలులోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు పెద్ద తిరునాళ్ల కళ్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి. దుర్గగుడి ఇన్చార్జి దేవాదాయ శాఖ ఇన్చార్జి కె.రామచంద్ర మోహన్, తిరుపతమ్మ దేవస్థానం ఇఒ బిహెచ్‌విఎస్ఎన్.కిషోర్ కుమార్, ఈ ఈ లింగం రమాతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. తిరుపతమ్మ దేవస్థానం వేద పండితులు అర్చకులు చంద్రమోహన్‌కు చారు గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి మహాకళ్యాణ మహోత్సవం 11న రాత్రి 9:30 గంటలకు ప్రారంభం కానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై సమీక్షించారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాల ప్రగతితో పాటు ప్రజలకు అవగాహన లేకుండా మరుగున పడిపోయిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు, మత్స్య, పశుసంవర్ధక, విద్య తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన వారందరికీ అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పథకాలకు లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యంత్రాలతో కోసిన ధాన్యాన్ని ఆరపెట్టేందుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ధాన్యాన్ని ఆరబెట్టే యంత్రాలను (డ్రైవర్లు) సబ్సిడీతో అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వాటిని అందించేందుకు అర్హులను గుర్తించి నివేదిక తయారు చేయాలన్నారు.

చట్టసభల గౌరవాన్ని కాపాడాలి : కొల్లు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గత ప్రభుత్వం చట్ట సభల గౌరవాన్ని ప్రతిష్టను దెబ్బతీసిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల ద్వారా యువత తమ మద్దతును కూటమి అభ్యర్థులకు తెలపాలని, ఈ మేరకు ఉమ్మడి కష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, జిల్లా ఇంఛార్జి మంత్రి వాసం శెట్టి సుభాష్‌తో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. అనంతరం మచిలీపట్నంలోని లలితా కన్వెన్షన్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో పొత్తుల కారణంగా తెనాలి అసెంబ్లీ సీటును త్యాగం చేశారన్నారు. పార్టీ నిర్ణయం పట్ల గౌరవం కలిగిన ఆలపాటి రాజా లాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్యేలు కాగిత కష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకష్ణ, సీనియర్ తెలుగుదేశం నాయకులు గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబు ప్రసాద్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇలియాస్ భాష, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ కుంచె నాని, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం, పిప్పళ్ళ వెంకన్న, మరియు జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, తెలుగు యువత అధ్యక్షులు సలీం తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో చర్చిస్తున్న ప్రిన్సిపాల్

స్టైఫండ్ పెంచాలని వెటర్నరీ విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం: వెటర్నరీ విద్యార్థులు స్టైఫండ్ పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆందోళన చేపట్టారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దష్టిలో ఉంచుకొని మిగతా వైద్య విద్యార్థులతో సమానంగా తమకు కూడా తగినంత స్టైఫండ్ కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ జె.వి. రమణ , రిజిస్టర్ డాక్టర్ శ్రీలత , డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ శోభామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ చంగల్ రాయులు , అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య , ఓ.ఎస్.ఏ డాక్టర్ వేణు గారు విద్యార్థులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి చేరుకొని విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకొని తాము ప్రభుత్వ అధికారుల దష్టికి మీ సమస్యలు తీసుకు వెళ్తామని విద్యార్థులకి సూచించారు. ఒక నెల రోజులు సమయం ఇవ్వాలన్నారు. అయితే విద్యార్థులు మాట్లాడుతూ పశు వైద్య విద్యార్థుల స్టైఫెండ్ గత 12 ఏళ్లుగా కేవలం 7000 మాత్రమే ఉంది. మూడు నెలల క్రితం పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి యూనివర్సిటీకి వచ్చినప్పుడు మా యొక్క రిప్రెసెంటేషన్ ఇచ్చాము కానీ మా స్టైఫెండ్ పెరగలేదు గత ఆరు నెలలుగా మేము స్టైఫండ్ పెరుగుతుంది అనే ఆశతో వేచి చూసామని చెప్పారు. ప్రభుత్వం స్టైఫండ్ ఏడు వేల నుంచి మిగతా వైద్య విద్యార్థులకు ఇస్తున్న విధంగా పెంచేంత వరకు తమ యొక్క సమ్మెను విరమించమని అధికారులకు తెలిపారు. అలాగే తాము ప్రభుత్వానికి, యూనివర్సిటీ అధికారులకు వ్యతిరేకంగా తమ సమ్మెను నిర్వహించడంలేదని విద్యార్థులు స్పష్టం చేశారు.



రాజ్‌కుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పోస్టల్ ఎంప్లాయిస్ ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యదర్శిగా ఎంపికైన గుడ్లవల్లేరు పోస్టుమాస్టర్ టి.వి.రాజకుమార్‌కు మంగళవారం పోస్టల్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఇటీవల చల్లపల్లిలో సర్కిల్ సెక్రటరీ పి రాజు, ఆర్.ఆర్ రవి కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పోస్టల్ ఎంప్లాయిస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబడ్డారు. అధ్యక్షునిగా సిహెచ్‌వి రాంబాబు పిఏ చల్లపల్లి, కార్యదర్శిగా పి.వి.రాజకుమార్ గుడ్లవల్లేరు పోస్ట్‌మాస్టర్, ట్రెజరర్‌గా బి వెంకటేశ్వరరావు లంకపల్లి ఎన్నికయ్యారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : పొలగాని గణపతిరావు, శ్రీలక్ష్మి దంపతుల పుట్టినరోజు సందర్భంగా పేదలకు, అనార్తులకు పట్టణ టూటౌన్ బిజెపి అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) భోజన వసతి కల్పించారు. మంగళవారం స్థానిక ఆఫీసర్స్ క్లబ్ వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలగాని కుటుంబ సభ్యులు, ఆదరణ సేవా సంస్థ అధ్యక్షులు బోనం గోపిక, శ్యామ్, చరణ్, లంకా రాంబాబు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.



పాడి రైతుల అభివృద్ధికి కృషి

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం క్లస్టర్ పరిధిలోని పురుషోత్తపట్నం సంఘంను మంగళవారం కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు. పాలకేంద్రం అధ్యక్షురాలు కొమ్మినేని విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాడి రైతులతో సమవేశం జరిగింది. ఈ సందర్భముగా కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాడి రైతుల సమక్షంలో చలసాని కేక్ కట్ చేసారు. దీర్ఘకాలం సంఘంనకు పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కృషి కారణంగా 1965 ఫిబ్రవరి 11న పామర్రులో పాల సేకరణకు తొలి అడుగు పడిందని, అప్పటి నుండి దిన దినాభివృద్ధి చెంది విజయవంతంగా పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న సహకార సంస్థ అని తెలిపారు. 1997లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుని వేతనాలు సైతం సకాలంలో చెల్లించలేని పరిస్థితిలో ఉన్న యూనియన్‌ను ఆదుకోవడానికి నారా చంద్రబాబునాయుడు చూపిన చొరవ మరువలేనిదని అన్నారు. అరవై ఏళ్లనాడు పామర్రులో తొలి పాలసేకరణ 646 లీటర్లతో లీటరుకు 50 పైసల కొనుగోలు వ్యయంతో సుమారుగా 30 గ్రామాలతో మొదలైన కృష్ణా మిల్క్


విజయలక్ష్మిని సన్మానిస్తున్న చలసాని

యూనియన్ ప్రస్థానం ఈరోజున 1200 గ్రామాలలో ఏటా 11 కోట్ల లీటర్ల పాలసేకరణ, 12 వందల కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ కు చేరుకుందన్నారు. సమర్థ నిర్వహణతో 200 కోట్ల రూపాయల మిగులు నిధులను సాధించగలిగిందని చెప్పారు. దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధర లీటరకు ర. 82 (పది శాతం) ధర వత్యాసం (బోనస్) ను ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పాడి రైతులకు చెలిస్తున్న ఏకైక సహకార సంస్థ అని కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు పలగాని కొండలరావు, పాలడుగు నాని, మేనేజర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కొనకళ్ల ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి-గుడివాడ

కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య తన తండ్రి కొనకళ్ళ సుబ్బారావు గారి 36వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మందపాడులోని మున్సిపల్ నైట్ షెల్లర్లలో ఉంటున్న వద్ద మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు, టవల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, ఆర్యవైశ్య ప్రముఖులు తిరుపతయ్య, పోకూరి మోహనరావు, బెజవాడ బాజీశ్వరరావు, తిరివిది సుబ్బారావు, ఆంజనేయులు, చంద్రశేఖరరావు, ఉమాశంకర్, రంగబాబు, దేవేందర్‌రావు పలువురు పాల్గొన్నారు.





మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ వేములపల్లి రోజా ఆకాంక్షించారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డకు చెందిన కమల నెహ్రూ మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధిలో శిక్షణ పొందితే కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించేందుకు గతంలో ఇండియా విలేజ్ మినిస్టర్స్ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు దోహదపడే విధంగా కమల నెహ్రూ మహిళా మండలి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్, గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, వేములపల్లి విజయ, మహిళా సమైక్య నాయకులు మల్లుపెద్ది రత్న కుమారి, హనుమానుల రాణి కుమారి, శిక్షకురాలు నాగమణి, ప్రముఖులు కంఠంనేని రాజగోపాల్, శరత్ బాబు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, పాలడుగు రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రోజూ రోజూ కు పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ అన్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో మంగళవారం నగరంలో అవగానర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.శర్మిష్ఠ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో క్యాన్సర్ వ్యాధి ముఖ్యమైనదని ప్రతి పదిమందిలో ఒకరు క్యాన్సర్ వ్యాధితో మరణిస్తున్నారని అన్నారు. కాబట్టి క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల భయపడాల్సిన పని లేదని తొలిదశలో గుర్తిస్తే నివారణ సాధ్యమేనన్నారు.అలాగే ప్రజలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అలాగే మంచి ఆహార అలవాట్లు అలవర్చుకుంటే ఇటువంటి వ్యాధులను నివారించవచ్చని సూచించారు.అనంతరం ర్యాలిని జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పలువురు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కేన్సర్‌పై అవగాహనా ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ శర్మిష్ఠ



కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రెడ్డిగూడెం కూడలి వరకు సిబ్బందితో డాక్టర్ సందేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కేన్సర్‌ను గుర్తించేందుకు ఎన్‌సిడిసిడి మాండ్ 3.0 సర్వేలో భాగంగా ప్రతీ సచివాలయం పరిధిలో ఇంటి ఇంటికి వెళ్లి పరీక్షలు చేసి కేన్సర్ లక్షణాలను గుర్తించి వారిని ఆసుపత్రికి పంపిస్తున్నారు. నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్‌లను గుర్తించటం జరుగుతుంది. పద్దెనిమిది సంవత్సరాలు ఉన్న ప్రతీ ఒక్కరికీ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాం కుమార్, భవాని, ఆడ, మగ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



అగ్రహారం బ్రిడ్జి మరమ్మతులకు కృషి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : శివరాత్రి లోపు ప్రజలకు, యాత్రికులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం కల్పిస్తామని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలోని జగ్గయ్యపేట నుండి ముక్త్యాల వెళ్లే రోడ్డును మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరద నీటిలో ఈ బ్రిడ్జి ఇబ్బందులకు గురైనదని, రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేల మంది యాత్రికులు ఈ బ్రిడ్జి పైనుంచి ముక్త్యాల ప్రయాణం చేస్తూ, కోటిలింగాల క్షేత్రాలకు వెళ్తారు. కనుక ఈ బ్రిడ్జ్ మరమ్మతులను పర్యవేక్షిస్తున్నామని కొంత మొత్తం వాణిజ్య సముదాయాల నుంచి సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరామని, కలెక్టర్ లక్ష్మీశకు కూడా బ్రిడ్జ్ మరమ్మత్తులపై నిధులు మంజూరు చేయాలని కోరామని అన్నారు. ఇప్పటికే వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ, వార్డ్ కౌన్సిలర్స్ ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఉచిత ఇసుక అడ్డుపెట్టుకొని అక్రమంగా ఇసుకను తెలంగాణకు తరలించి జేబులు నింపుకుంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ హెచ్చరించారు. మంగళవారం సిపిఐ పార్టీ శ్రేణులతో కలిసి వత్సవాయి మండలం లింగాల, ఇందుగుపల్లి రీచ్‌లు, మండలంలోని గండ్రాయి, గరికపాడు రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాలను పరిశీలించారు. గండ్రాయి సరిహద్దు వద్ద కనీసం సిసి కెమెరాలు కూడా లేవని, రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద బారికేడ్లు ఉండాలని అన్నారు. అనంతరం పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన బడా బాబులు అక్రమ మార్గంగా దాచుకో దోచుకో అనే నినాదంతో ముందుకు వెళుతూ తన జేబులు నింపుకోవడానికి పూర్తిస్థాయిలో అవిశ్రాంతంగా పోరాడుతున్నారని ఎద్దేవా చేశారు. అక్రమార్కులు ఇసుక ద్వారా కోట్లు కొల్లగొట్టాలనే ఆలోచనలకు సెలవు చెప్పాలని లేనిపక్షంలో ఉద్యమాలను చేపట్టేందుకు, ధర్నాకు దిగేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముట్టి రాయప్ప, జగ్గయ్యపేట నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి అంబోజీ శివాజీ, వత్సవాయి మండల సిపిఐ కార్యదర్శి షేక్ జానీ, ఎంద్రపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌డిఐ పెంపును వ్యతిరేకిస్తూ నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బీమారంగంలో ఎఫ్‌డిఐని 74శాతం నుండి 100 శాతానికి పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఎల్ఐసి ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) పిలుపునకు బీమా ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, మచిలీపట్నం డివిజనల్ జాయింట్ సెక్రటరీ, చిలకలపూడి కళాధర్, విజయవాడలోని గవర్నర్‌పేటలో జరిగిన ప్రదర్శనలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్ఎమ్‌కె ప్రసాద్, ఇవి తులసిరావు, ఎన్.శ్రీనివాస్, సిహెచ్.రాజశేఖర్, కె.కృష్ణప్రసాద్, పి.కె.సాయి ప్రసాద్, గుర్రం శ్రీనివాస్, ఎం.పి.గోవర్ధన్, ఉద్యోగులు ఈ రోజు లంచ్ అవర్ ప్రదర్శనలలో పాల్గొన్నారు. కేంద్ర ఆర్థికశాఖా మంత్రి బడ్జెట్



ప్రవేశపెట్టే సందర్భంలో బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించటం భారతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అవసరమైన మూలధన సమీకరణపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఉద్యోగులు అన్నారు. ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తుందని డివిజనల్ జాయింట్ సెక్రటరీ చిలకలపూడి కళాధర్ తెలిపారు.

సేవా కార్యక్రమాలతోనే సంఘ ప్రతిష్ట

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు వచ్చే సమస్యల పట్ల స్పందించి, పరిష్కారం చేయడంతోనే సంఘ ప్రతిష్ట పెరిగిందని డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ శాఖ సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పలు సేవా కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించి, అవార్డు ప్రకటించినట్లు చెప్పారు. ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు మండలాల సభ్యుల సమైక్య సమావేశం స్థానిక గీతాంజలి స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా సేవాదళ్ కన్వీనర్ గంపలగూడెం గ్రామ నివాసి ఎ.శ్రీనివాసరావు గడిచిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిభ పురస్కారాన్ని అందుకోవడాన్ని గుర్తు చేశారు. తమ సంఘానికి చెందిన సభ్యుడే కాదు ఏ ఉపాధ్యాయుడికి కష్టం వచ్చినా తమను



సంప్రదించవచ్చని పిలుపునిచ్చారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బూరుగు జమలయ్య, మహిళా కార్యదర్శి తోక చిచ్చు అనురాధ, ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు మూడు మండలాల కార్యదర్శిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో నిరుద్యోగ యువతి (మహిళలకు) ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నందిగామలో 10, 12 తరగతులు డిగ్రీ ఆపైన అర్హత కల్గిన అభ్యర్థులకు ప్రత్యేకంగా 2 - నెలలు పాటు డేటా ఎంట్రీ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నందిగామ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఎం.రమేష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఉచిత శిక్షణకు ఫిబ్రవరి 20వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కోర్సులకు ఎంపికైన యువతి (మహిళలకు) డేటా ఎంట్రీ కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ సౌకర్యం కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాస్, పభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్ బాబు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ప్రముఖ్య సంస్థలో ఉద్యోగావకాశాలు , స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 15 నుండి 45 సంవత్సరాల నిరుద్యోగ యువతి (మహిళలు) 20వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు (ఎన్ఎస్‌డిసి అండ్ ఎంపికెవివై) ద్వారా ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యర్థులు తమ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఈ - మెయిల్, ఐడి, మొబైల్ నెంబర్‌తో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీ నందిగామలో సంప్రదిచాలన్నారు. పూర్తి వివరాలకు 8919951682 నెంబరును సంప్రదించాలని కోరారు.

'లక్షల డప్పులు వేల గొంతులు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

పట్టణంలో లక్షల డప్పులు వేల గొంతులు ఫిబ్రవరి 7న జరగబోవు మహోన్నత కార్యక్రమం జయప్రదం చేయలని కోరుతూ మంగళవారం పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం గోడపత్రికలు, పోస్టర్లను వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని అమలు పరచాలని డిమాండ్ చేస్తూ మహాజన నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మహోన్నత నాయకత్వంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ నగరంలో జరుప తలపెట్టిన మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనలు, వేలాది డబ్బులతో, వందలాది వాహనాలతో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకరికంటి వెంకట్, మల్లెల కొండ, సౌరి, జిల్లేపల్లి రమాకాంత్, అన్నేపాక కాంతారావు పాల్గొన్నారు.

స్కిల్ ట్రైనింగ్ కోర్సు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో 45 రోజులు వెటర్నరీ సంబంధించిన స్కిల్ ట్రైనింగ్ కోర్సును 50 మంది యువత శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శిక్షణ పూర్తి చేస్తున్న వారికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఆర్‌సి చైర్మన్ రంగాపురం నరసింహారావు, ప్రిన్సిపల్ జూటూరి వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుత రాజు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ, పాడి పరిశ్రమ ప్రాముఖ్యతను తెలిపారు. జూటూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెటర్నరీకి సంబంధించి ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయని వివరించారు. 45



రోజుల్లో ప్రాజెక్ట్ వర్క్ చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాస్త్రవేత్త టీ.జస్వంత్ రెడ్డి, ఇతర కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నందిగామలో మంగళవారం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ ఆర్‌డిఓ ఎం.పద్మావతి మాట్లాడుతూ స్కూల్ బస్‌లు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో బాధ్యతగా వ్యవహవరించాలని కోరారు. బస్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని కోరారు. డ్రైవరు, అటెండర్ యూని ఫామ్‌లో ఉండాలని కోరారు. అత్యవసర ద్వారం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం.పూర్ణిమ మాట్లాడుతూ స్కూల్ బస్‌లో ఎటువంటి పరిస్థితిలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించొద్దని తెలిపారు. డ్రైవరుకు 5 సంవత్సరాలు డ్రైవింగ్‌లో అనుభవం ఉండాలని, బస్‌లో విద్యార్థుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పరిపాలన అధికారి ప్రభాకర లింగం, నారాయణ ఈ - టెక్నో, కాకతీయ అపోలో, శ్రీ విద్య, శ్రీ చైతన్య స్కూల్ డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండ్యాలలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలంలో పెండ్యాల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.విజయ కుమార్ రైతులకు పంట నమోదు అవశ్యకత, సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు, విద్యార్థులు, రైతులతో కలిసి మొక్కజొన్న పంటను క్షేత్ర పరిశీలన చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గౌతమ్, రఘు రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కంచికచర్ల : పరిటాల ఆయుర్వేద హాస్పిటల్ సహకారంతో కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యులు, డాక్టర్ జె.పద్మజ 65 మందిని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద మందులు వాడే విధానం గురించి రోగులకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి అల్లూరు రామచంద్రుడు, ఎం.ఎన్.ఒ, ఎం.రాజశేఖర్, యోగా ఇన్‌స్పెక్టర్ ఎన్.దీప్తి తదితరులు, పాల్గొన్నారు

మాజీ ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిట్టి బొమ్మ మాణిక్యం (45) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో ఛాతిలో నెప్పి వస్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందారన్నారు. మృతురాలికి భర్త ,కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. మాణిక్యం కాంగ్రెస్ పార్టీలో ఎంపిటిసి సభ్యురాలిగా కొనసాగారు.

హుండీ ఆదాయం రూ.93.40 లక్షలు

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట గ్రూప్ టెంపుల్స్ కార్య నిర్వహణ అధికారి ఇ.జయప్రకాష్ బాబు పర్యవేక్షణలో మంగళవారం పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ హుండీ లెక్కింపులో 93 లక్షల 40492 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో బి హెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్, ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాశక్తి-గుడివాడ

నిరంతరం ప్రజా సమస్యలపై తన గళాన్ని శాసన మండలిలో వినిపిస్తూ వాటి పరిష్కారానికి పోరాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావును తిరిగి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గెలిపించాలని సాహితీ స్రవంతి గుడివాడ శాఖ విజ్ఞప్తి చేసింది. మంగళవారం స్థానిక శ్రీనివాస సెంటరులోని బ్రహ్మం గారి గుడి ప్రాంగణంలో సాహితీ స్రవంతి అధ్యక్షులు ఎల్ సురేంద్ర, కోశాధికారి యలమర్తి కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి వి కష్ణ కిషోర్ లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న లక్ష్మణరావు గెలిపిస్తే నిరుద్యోగులు నిరుద్యోగులు సమస్యలపై ఆయన పోరాడుతారని శాసనమండలిలో ప్రజా గళాన్ని ఎలుగెత్తి చాటుతారని చెప్పారు. శాసనమండలి సభ్యుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న లక్ష్మణ్ రావు వంటి వారిని గెలిపిస్తే కొంత వరకైనా ప్రజల ప్రయోజనాలు నెరవేరతాయన్నారు. గతంలో 117 జీవో పైన డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించడానికి పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినప్పుడు పాఠశాలల విలీనం సమస్యలపై పోరాడి విజయం సాధించిన చరిత్ర ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాహితీ స్రవంతి నాయకులు

నులిపురుగుల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో పిల్లల్లోని నులిపురుగుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో వైద్య, విద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత (అనీమియా), పోషకాహార లోపాన్ని అధికమించి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆ రోజున ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలు, కిశోర బాలలకు ఆల్బెండజోల్ మాత్రలు అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలలో ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఏ వయసు వారికి ఎంత డోసు మాత్రలు ఇవ్వాలనేది ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించి మాత్రలు సక్రమంగా పంపిణీ చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ శర్మిష్ట, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, డీఈవో పీవీజే రామారావు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకలు



ప్రజాశక్తి-గుడివాడ : సూర్య భగవానుని దీవెనలతో ప్రజలందరూ సౌభాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో రథసప్తమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రవాసాంధ్రుడు యేలిసెట్టి జగన్ సహకారంతో దేవస్థానం ప్రాంగణంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఎ పూర్ణాహుతి సమర్పించారు. రథసప్తమి వేడుకల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, తహశీల్దార్ రామకోటేశ్వరరావు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, పేద పండితులు భైరవభట్ల విజయకుమార్, రాజేశ్వర శాస్త్రి, దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-గుడివాడ: ఈ నెల 2వ తేదీన విజయవాడలోని వివేకనంద కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి వేదిక్ మ్యాథ్‌మేటిక్స్ అండ్ అబాకస్ పోటీ పరీక్షల్లో త్రివేణి విద్యార్థులు ప్రతిభ కనబరచి బహుమతులను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ తెలిపారు.మంగళవారం స్థానిక త్రివేణి పాఠశాలలో బహుమతులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. అబాకస్ సీనియర్ లెవల్-2లో యస్.తరుణ్ ప్రథమ, వేదిక్ మ్యాథమేటిక్స్‌లో కె.యశ్వంత్ ప్రథమ, సి. హెచ్ శ్రీవర్ష ప్రథమ బహుమతులను సాధించారని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.



తొలిదశలో గుర్తిస్తే కేన్సర్‌ను జయించొచ్చు


ఉయ్యూరులో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: కేన్సర్ వ్యాధిని తొలిదశలో గుర్తించి చికిత్స పొందితే ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చని ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు నాగస్వరూప అన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం పురస్కరించుకుని ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో కేన్సర్ వ్యాధుల నివారణ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జంక్ఫుడ్స్ తినడంతో పాటు ప్రస్తుత ఆహారపు అలవాట్ల వల్ల కేన్సర్వ్యాధి గ్రస్తులవుతున్నారని, జంక్ఫుడ్స్ వంటివాటికి దూరంగా ఉంటడమే కాక ప్రమాదకరమైన సింథటిక్స్ వాడకం తగ్గించా లన్నారు. ప్రతిరోజూ వాకింగ్ చేయడం మంచి ఆహార పదార్థాలు తీసుకోవడం, ఎక్కువ గా నీరు త్రాగడం మంచిదని, కిళ్లీ, గుట్కా వంటివాటికి దూరంగా ఉండాలన్నారు. వైద్యశాల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మండవ జయదేవ్ మాట్లాడుతూ ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిచడం అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ముగ్గురు మహిళా వైద్యులను సత్కరించి, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. అసోసియేషన్ జిల్లా డిప్యూటీ గవర్నర్ పి రాము, ఆరోగ్య విభాగ చైర్మన్ ఎస్ తిరుమలరావు, చైర్పర్సన్ ఎన్ రాంబాబు, ఉయ్యూరు అసోసియేషన్ అధ్యక్షుడు కె సాంబశివరావు, సెక్రటరీ చంటిబాబు, ఎం రాజు, బాలా ప్రసాద్, నెహ్రు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏజీఅంర్ఎస్ఎస్ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల జంతుశాస్త్ర విభాగం, ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కేన్సర్ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కేన్సర్పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏడాది 11లక్షల మందికి కేన్సర్ సోకుతుందని లెక్కలు చెబుతున్నాయన్నారు. జన్యుపరమైన కారణంతో పాటు పలు కారణాల వల్ల ఈవ్యాధి సోకుతుందన్నారు. జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు కిరణ్మ యి, సుభాషిణి, పద్మజ పాల్గొన్నారు. హోప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా 75మంది మహిళలకు స్క్రీనింగ్ టెస్ట్, ఇతర వైద్యపరీక్షలు చేశారు. కేన్సర్ వ్యాధిని ముందుగా ఎలా గుర్తించాలో హాస్పిటల్ అధినేత ఎం జ్ఞాన్దేవిడ్, గైనకాలజిస్ట్ ఎస్ కె సమీర అవగాహన కల్పించారు.




గుడివాడ : ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఉమన్ డెవలప్మెంట్ సెంటర్ ఆద్వర్యంలో నిర్వహించిన పర్వతనేని వెంకట అనసూయ దేవి స్మారక ఉపన్యాసానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిటి క్యాన్సర్ సెంటర్, విజయవాడ వైద్యులు డాక్టర్ కే. లక్ష్మి ప్రియదర్శిని మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే అనేక రకాల క్యాన్సర్‌లను నయం చేయవచ్చుని, ఈ ప్రాణాంతక వ్యాధి గురించి అవగాహన కల్పించడం మరియు ముందస్తుగా గుర్తించడం ముఖ్యమని తెలిపారు. ప్రతి సంవత్సరం 10 మిలియన్లకు పైగా క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం నివారణ వ్యూహాలను అమలు చేయడం ద్వారా 40% కంటే ఎక్కువ క్యాన్సర్లను నివారించవచ్చునని, ప్రారంభ దశలో గుర్తించబడిన క్యాన్సర్ తరువాతి దశ నిర్ధారణ కంటే చాలా ఎక్కువ మనుగడ రేటును కలిగి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ కె.ఎస్. అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల పాలక వర్గ కోశాధికారి పర్వతనేని కష్ణ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ వైస్ ప్రిన్సిపాల్ బి.యస్.యస్ పద్మజ, ఉమన్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ డి. విమల కుమారి, సెక్రటరీ ఎ. దుర్గాభవానీ పాల్గొన్నారు.

అబాకస్ పోటీలకు యస్వీక ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: హైదరాబాద్‌కు చెందిన విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు గత ఆదివారం విజయవాడలో కష్ణా , ఎన్టీఆర్ జిల్లాల సంయుక్త జోన్ స్థాయిలో అబాకాస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక ఏ ఏ ఎన్ ఎం అండ్ వి వి ఆర్ ఎస్ ఆర్ హైస్కూల్లో మూడవ తరగతి విద్యార్థిని జి ఎస్వీక జూనియర్ లెవెల్-3 కేటగిరిలో బెస్ట్ పెర్ఫార్మర్ గా నిలిచి ఫిబ్రవరి 9వ తేదీ విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సాతులూరి లీనా మంగళవారం తెలిపారు. అలాగే జోనల్ పోటీల్లో నాలుగో తరగతి విద్యార్థిని ఆర్ సి చరణ్ రామ్ స్టార్ జూనియర్ లెవెల్ వన్ క్యాటగిరి లోను కన్సో లేషన్ బహుమతులను సాధించారు. విజేతలను శిక్షణ ఇచ్చిన అధ్యాపకులు జరీనా, విజయ్ బాబు, లక్ష్మీ సాయి కుమారి, లలిత మరియు వహీదున్నిసాలను యాజమాన్ డైరెక్టర్ ప్రిన్సిపల్ లు అభినందించారు.

వైభవంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి: శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి కళ్యాణ మహెూత్సవం సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణ మహెూత్సవం దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దాసరిశ్రీ రామవరప్రసాదరావు పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారిని మయుర వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరు ఫణి కుమార్ శర్మ, ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ: బాపట్ల జిల్లాలోని పెనుమూడి సమీపంలో గల మోర్తోటలో కృష్ణానది తీరంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత ముక్తేశ్వర స్వామి వారిని అవనిగడ్డకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి వెళ్లగా ఆలయ పూజారులు ఆయనను సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.



బ్యాంకు సుబ్బారావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ బిసి బాలికల వసతి గహానికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కోసం ముందుకు వచ్చిన బ్యాంకు సుబ్బారావు సేవా నిరతి అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. మంగళవారం బిసి బాలికల వసతి గృహానికి సీసీ కెమెరాలు ఇన్వర్టర్ పుస్తకాలు విశ్రాంతి బ్యాంకు ఉద్యోగి అద్దంకి సుబ్బారావు బీసీ బాలుర వసతి గహ సంక్షేమ అధికారి ఎస్ సురేష్‌కు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ దివ్య చేతుల మీదుగా సీసీ కెమెరాలు ఇన్వర్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్‌విఎల్ కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, విద్యావేత్తలు కూనపరెడ్డి చంద్రశేఖర్, నాగభూషణరావు, వసతి గృహ సంక్షేమ అధికారిని నాగమణి పాల్గొన్నారు.



108 సూర్య నమస్కార ఛాంప్‌గా నాగార్జున విద్యార్థులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రథ సప్తమి సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎ కాలనీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శాంతివన్ యోగా ఫౌండేషన్, ఎన్‌టిపిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 108 సూర్య నమస్కారాల పోటీల్లో కొండపల్లి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ సర్దార్ సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతోపాటు సామాజిక స్పృహ, సృజనాత్మకత దిశగా ప్రయాణించాలన్నారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం, పట్టుదల, పోటీతత్వం అలవడి అన్నిరంగాల్లో విజేతలుగా నిలవడానికి తోడ్పడుతుందన్నారు. ఈ పోటీల్లో 9వ తరగతి బాలుర విభాగంలో బి.అభినవ్ రాజ్, వి.హరికృష్ణ ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందగా బాలికల విభాగంలో బి.కీర్తిక, ఎం.తేజశ్రీ ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. 8వ తరగతి బాలుర విభాగంలో టి.సంతోష్, ఎస్.అశ్వంత్ కుమార్, బాలికల విభాగంలో కె.కావ్యశ్రీ, ఎం.అఖిల వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. మరికొందరు కన్సోలేషన్ బహుమతులు పొందారు. ఎన్‌టిటిపిఎస్ ఎస్ఇ ఎస్.నాగేశ్వరరావు చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సర్దార్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపిపి పదవిపై ఒప్పందాలు ఎక్కడ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం స్థానిక ఎంపిపి పదవిపై ప్రస్తుతం రగడ జరుగుతోంది. ఈ విషయమై సోమవారం జరగవలసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి 16 మంది ఎంపీటీసీలు బాయ్‌కాట్ చేశారు. దాని కారణంగానే సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఈ సందర్భంగా స్థానిక 16వ సెగ్మెంట్ ఎంపీటీసీ గద్దల మల్లయ్య మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి ఆధ్వర్యంలో, పార్టీ పెద్దల సమక్షంలో ఐదు సంవత్సరాల పదవి వ్యవధిలో రెండున్నర సంవత్సరాలుగా ఇద్దరికి పదవి ఉండేలా ఒప్పందం జరిగిందన్నారు. విస్సన్నపేట మండలం ఎంపీపీ పదవిపై ఒప్పందం ప్రకారం ఎస్సీ జనరల్ పదవి రిజర్వేషన్ ప్రకారం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కానీ ప్రస్తుతం ఉన్న ఎంపీపీ పదవీ వ్యామోహంతో ఒప్పందాన్ని విడనాడినట్లు పూర్తిస్థాయిలో తానే ఎంపీపీగా కొనసాగుతానని అంటున్నట్లు చెబుతున్నారు. పెద్దల ఒప్పందం ప్రకారం అందరూ నడుచుకోవాలని ఆమె రాజీనామా చేయాలని తరువాత ఒప్పందం ప్రకారం మరొక ఎంపిటిసిని ఎంపిపిగా ఎన్నుకొని పదవిలో కొనసాగించాలని మల్లయ్య డిమాండ్ చేశారు. ఆనాడు పార్టీ పెద్దల సమక్షంలో జరుపుకున్న ఒప్పందాన్ని గౌరవించాలని ఆయన కోరారు.

టెన్త్ మోడల్ పరీక్షా పత్రం విడుదల

ప్రజాశక్తి - నందిగామ : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పదోతరగతి మోడల్ పరీక్ష సంబంధించిన వాల్ పోస్టర్లను నందిగామ శ్రీ అక్షర జూనియర్ కళాశాలలో మంగళవారం విడుదల చేశారు. అక్షర విద్యాసంస్థల చైర్మన్ గడిపూడి శ్రీరామ్, కరెస్పాండెంట్ గడిపూడి జ్యోతి ఎన్టీఆర్ జిల్లా



అధ్యక్షుడు జి.గోపి నాయక్ చేతులు మీదగా మోడల్ పరీక్ష పేపర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయిక్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం 'ప్రజ్ఞా వికాసం పేరుతో మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. తాము నిర్వహిస్తున్న పరీక్షలో పదోతరగతి విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జాహిద, ప్రేమ్ కుమార్, అభిషేక్, నరసింహ, ప్రయోధర్ పాల్గొన్నారు.

మే 10న కొమెడ్-కె, యుని-గేజ్ ప్రవేశ పరీక్ష

మార్చి 15 వరకు దరఖాస్తుకు అవకాశం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కర్ణాటకలోని 150కి పైగా ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 50కి పైగా ప్రైవేట్, అటానమస్, డీమ్డ్ యూనివర్సిటీల్లో బీ.ఈ, బీ.టెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొమెడ్-కె, యుని-గేజ్ 2025 ప్రవేశ పరీక్షను మే 10న నిర్వహించనున్నట్లు కొమెడ్-కె.ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ కె.కుమార్ వెల్లడించారు. విజయవాడలోని ఓ హోటల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఈ ప్రవేశ పరీక్ష షెడ్యూల్‌ను వెల్లడించారు. ఐదు దశాబ్దాలుగా ఉన్నత విద్యలో కర్ణాటక తన అగ్రస్థానాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. తాము నిర్వహించే కొమెడ్-కె, యుని-గేజ్ ఏకీకృత పరీక్ష ద్వారా కర్ణాటకలోని ప్రఖ్యాత ప్రైవేట్ ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 50కి పైగా యుని-గేజ్ సభ్య ప్రైవేట్, అటానమస్, డీమ్డ్ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు ఇస్తారని వివరించారు. ఈ ఏడాది అడ్మిషన్ల కోసం మే 10న దేశవ్యాప్తంగా 400 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మార్చి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో అభ్యాసన నైపుణ్యాలు, ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించి వర్క్‌ఫోర్స్‌గా తీర్చిదిద్దేందుకు 10 ఇన్నోవేషన్ హబ్‌లను కూడా ఏర్పాటు




మాట్లాడుతున్న కె.కుమార్

చేసినట్లు తెలిపారు. సోమవారం నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని ఆసక్తిగల విద్యార్థులు www.comedk.org, www.unigauge.com అనే వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు ఈ వెబ్‌సైట్‌లలో లభిస్తాయని చెప్పారు. ఇఆర్ఎ ఫౌండేషన్ సీఈవో పి.మురళీధర్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ శ్రామికశక్తి సమగ్ర అభివృద్ధికి దోహదపడే వేదికగా యుని-గేజ్ పని చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది కొమెడ్-కె, యుని-గేజ్ పరీక్షకు దేశవ్యాప్తంగా 1.2 లక్షల మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నామని చెప్పారు.

14న తల చిత్రం విడుదల: దర్శకుడు 'అమ్మ' రాజశేఖర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్ సందడి చేశారు. తాను దర్శకత్వం వహించిన తల చిత్రం తెలుగు, తమిళ ఇండస్ట్రీలో సంచలనాలు సృష్టించనుందని దర్శకుడు అమ్మ రాజశేఖర్ తెలిపారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈనెల 14న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నామని ప్రేక్షకులు తమ చిత్రాన్ని వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. బందర్ రోడ్డులోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తన కుమారుడు రాగిన్ రాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ తల అనే చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ చిత్రం కోసం రెండేళ్ల పాటు కుటుంబమంతా కష్టపడినట్లు తెలిపారు. ఈ చిత్రం ద్వారా తెలుగు, తమిళ ఇండస్ట్రీలో అమ్మ రాజశేఖర్ కచ్చితంగా కం బ్యాక్ ఇస్తారని ఆయన ప్రేక్షకులకు తెలిపారు. ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయని, హీరో హీరోయిన్స్ మధ్య వచ్చే ప్రేమ రొమాంటిక్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చెప్పారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడుగా కూడా పని చేశారని వివరించారు. పూర్తిస్థాయి మాస్ అండ్ యాక్షన్ చిత్రాన్ని తెలుగు తమిళ ప్రేక్షకులు వీక్షించి ఆదరించాలని ఆయన కోరారు. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14న లవ్ అండ్ యాక్షన్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు.



విజయవాడ నగరం నుంచి తమ చిత్ర ప్రమోషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. అనంతరం హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ తన తండ్రి డైరెక్షన్లో హీరోగా వెండితెరకు పరిచయం అవడం సంతోషంగా ఉందని ఈ చిత్రంలో తన క్యారెక్టర్ యువతను విశేషంగా ఆకట్టుకుంటుందని ఆయన చెప్పారు. యాక్షన్స్ అన్ని వేషాలు హాలీవుడ్ మాదిరిగా ఉంటాయని ప్రేమ రొమాంటిక్ సన్నివేశాలు యువతను అలరిస్తాయని వివరించారు. అనంతరం హీరోయిన్ నోరా ఎస్తేర్ మాట్లాడుతూ దర్శకుడు అమ్మ రాజశేఖర్ చెప్పిన కథ నచ్చి ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించినట్లు చెప్పారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ నిర్మాత రాధ రాజశేఖర్ మాట్లాడుతూ దీప ఆర్ట్స్ పథకంపై ఈనెల 14న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఇండస్ట్రీలో తన భర్త అమ్మ రాజశేఖర్ పనైపోయింది ఇక సినిమాలు చేయడం కష్టమని చాలా మంది భావించారని తల చిత్రంతో అమ్మ రాజశేఖర్ కం బ్యాక్ ఇస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన బిపిఎల్ టోర్నమెంట్ విజేతలకు ఎంఎల్ఎ బహుమతులను అందజేశారు. స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాలలో మంగళవారం జరిగిన (బిపిఎల్) బొండా ప్రీమియర్ లీగ్ పోటీల్లో గెలుపొందిన గుణదలకు చెందిన శాండి సిసి విన్నర్స్‌కు రూ.50వేలు అలాగే వన్‌టౌన్‌కు చెందిన భక్షు సిసి రన్నర్స్‌కు రూ.25,000 నగదును చెక్కు రూపంలో అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ తపస్వి సీసీకు చెందిన జగదీశ్‌కు రూ.20వేలు ప్రైజ్‌మనీని ఎంఎల్ఎ అందజేశారు. ఈ క్రీడల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి 38 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి,



టిడిపి ఇన్‌చార్జి వల్లభనేని సతీష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కారంపూడి సత్య తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : చౌటపల్లి గ్రామంలో ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో నేరాల నియంత్రణపై మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. నిఘా నేత్రాల వల్ల నేరాలకు పాల్పడే వారిని వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తమ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా తమ గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు రూ.20 వేలు ఆర్థిక సహాయం చేస్తానని జడ్‌పిటిసి యరమల రామచంద్రారెడ్డి తెలిపారు.

వైఎస్ జగన్ దంపతులకు వివాహ ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో వైసిపి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కుటుంబ సమేతంగా మంగళవారం కలిశారు. ఈ నెల 23న లబ్బీపేటలోని ఎస్.ఎస్.కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న తమ ద్వితీయ కుమార్తె చంద్రిక వివాహ వేడుకకు హాజరు కావలిసిందిగా దంపతులను ఆహ్వానించారు.

సామ్‌సంగ్ బిస్పోక్ ఎఐ విండ్ ఫ్రీ ఎసి ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తన బిస్పోక్ ఎఐ విండ్ ఫ్రీ ఎయిర్ కండీషనర్ల 2025 శ్రేణిని విడుదల చేసినట్లు ఏరియా ఇన్చార్జి కె.రమణ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇది అత్యాధునిక ఎఐ సాంకేతికత, ప్రీమియం డిజైన్‌ల కలయిక. ఇంటెలిజెంట్ కూలింగ్, ఎనర్జీ ఎఫిషియెన్సీ, కనెక్టెడ్ లివింగ్‌పై దృష్టి సారించి, కొత్త శ్రేణి 19 మోడల్‌లు తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగ దారులకు అభివృద్ధి చెందుతున్న డిమాండ్‌లను తీరుస్తాయన్నారు. ఈ ఎయిర్ కండీషనర్‌లు భారతదేశం తీవ్రమైన వేసవికాల సవాళ్లను పరిష్కరించేటప్పుడు సౌకర్యం, సౌలభ్యం, ఆవిష్కరణలను అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడ్డాయన్నారు.

భారీ వృక్షం నరికివేత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో భారీ వృక్షం మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. గ్రామంలో గల పశు వైద్యశాల ఎదురుగా ఉన్న పాల కేంద్రం వద్ద ఉన్న భారీ చెట్టును ఎవరికి అడ్డం లేకుండా ఉన్నప్పటికీ పంచాయతీరాజ్, రెవెన్యు, పర్యావరణ, అటవీ అనుమతులు తీసుకోకుండానే చెట్టును నరికి వేశారు. చెట్టును నరికి వేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కమ్మవారిపాలెం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎంఎల్‌సి లక్ష్మణరావుకు ఓట్లు వేయాలని ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : త్వరలో జరుగుతున్న కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలలో ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేయాలని ప్రజాసంఘాల నాయకులు మంగళవారం నందిగామలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాసంఘాల నాయకులు కటారపు గోపాల్, గోపి నాయిక్, దామోదర్, మండూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేసి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్న దృశ్యం